# సూర్య
## కర్నూలు | నంద్యాల

శుక్రవారం | 29 సెప్టెంబర్ 2023 | పేజీలు 8




వినాయక విగ్రహాన్ని నిమజ్జం చేస్తున్న దృశ్యం

### తుంగాతీరాన
### భారీ మట్టి వినాయకుడి
# నిమజ్జనం

**- పాల్గొన్న కర్నూలు ఎమ్మెల్యే, మేయర్ మాజీ ఎమ్మెల్యే**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు నగరంలోని తుంగభద్ర తీరాన కొలువుతీరిన 56అడుగుల మట్టి వినాయకుడి నిమజ్జన కార్యక్రమాన్ని కమిటీ నిర్వహకులు గురువారం నిర్వహించారు. నది తీరంలోనే మిగతా 2లో



మట్టి వినాయక నిమజ్జనంలో పాల్గొన్న ప్రముఖులు



వైఎస్సార్ ఇంటిగ్రేడెట్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్

# అన్నదాతల సేవలో
# వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్

- నియోజకవర్గానికి ఒక ల్యాబ్‌తో ఉత్తమ సేవలు
- జిల్లాలో ఏడు ల్యాబ్‌లు ఏర్పాటు
- వినియోగంలో ఆరు ల్యాబ్‌లు
- త్వరలో వినియోగంలోకి రానున్న మరొక ల్యాబ్
- విత్తనాల నాణ్యత నిర్ధారణకు ఉచితంగా పరీక్షలు
- ఎరువులు, పురుగు మందులకు కూడా టెస్టింగ్ సదుపాయం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** విత్తనం మంచిదైతే.. పంట బాగుంటుంది. పంట కళకళలాడితే.. దిగుబడి దిగులుండదు. దిగుబడి, ధరలూ బాగుంటే ఇక రైతన్నకు తిరుగుండదు.. అంతా సవ్యంగా జరగాలంటే మేలి రకం విత్తనం కావాలి. అన్నదాతలు నకిలీ విత్తనాలతో మోసపోకుండా వైఎస్సార్ అగ్రి ల్యాబ్స్ భరోసా కల్పిసుతన్నాయి. ఏటా రూ.వేలకోట్ల పెట్టుబడి మట్టిపాలు కాకుండా కాపాడుతున్నాయి. పైసా ఖర్చు లేకుండా ఇన్‌పుట్స్‌ను ముందుగానే పరీక్షించుకోవడం ద్వారా నాసిరకంగా బారిన పడకుండా ధైర్యంగా సాగు పనులు చేపడుతున్నామని రైతన్నలు ఆనందంగా చెబుతున్నారు. నాణ్యమైన ధృవీకరించిన విత్తనాలు, ఎరువుల, పురుగు మందులు ఇప్పటికే వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామాల్లోని రైతులకు అందుబాటులోకి వచ్చాయి. ప్రతి మిగతా 2లో



ఫర్టిలైజర్స్ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి**

### జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలుకు
# అన్ని చర్యలు తీసుకోవాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలుకు అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశిత ఏడు ఆరోగ్య పరీక్షలను చేయాలని, జనరల్ మెడిసిన్ గైనకాలజిస్ట్‌లను ఏర్పాటు చేస్తామ్నారు. ఈ కార్యక్రమానికి కావలలాఇ్సన మందులు 11పెట్టెలలో పంపించడం జరుగుతుందన్నారు. డాక్టర్లకు స్పెషలిస్టులకు కావాల్సిన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి.సృజన, జేసీ నారపురెడ్డి మౌర్య, డీఆర్వో, సీపీఓ, ఎస్ఈపీఆర్, హౌసింగ్ పీడీ, డీపీవో, పీడీ డీఆర్‌డీఏ, పీడీ డ్వామా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ సంజీవకుమార్, పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

### సర్వమానవాళికి ఆదర్శం
# మహమ్మద్ ప్రవక్త

- ఘనంగా ఈద్-మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** యావత్ ప్రపంచంలో సర్వమానవాళికి ఆదర్శం మహమ్మద్ ప్రవక్త అని, ఆయన అడుగుజాడల్లో నడిచి ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జి.సృజన, కర్నూలు ఎంపీ సంజీవ కుమార్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ పిలుపునిచ్చారు. గురువారం జగత్ ప్రవక్త అయిన మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవమైన మిలాన్-ఉన్-నబిని పురస్కరించుకొని వేడుకలను నిర్వహించుకున్నారు. ముస్లిం సోదురులు ఉదయం శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజ్‌విహార్ సర్కిల్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో కర్నూలు ఎంపీ సంజీవకుమార్, జిల్లా కలెక్టర్ జి.సృజన, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, మిగతా 2లో

### 854.90 అడుగులకు చేరిన
# శ్రీశైలం డ్యాం నీటిమట్టం

**- భూగర్భ విద్యుత్ కేంద్రంలో 3.762 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి**

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాలైన జూరాల, తుంగభద్ర నదుల ద్వారా శ్రీశైలం డ్యాంకు వరద నీరు కొనసాగుతుంది. జూరాల, తుంగభద్ర నదుల ద్వారా 30,013 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ 2,437క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,764 క్యూసెక్కులు, హంద్రీనివా సుజల స్రవంతికి 1,450 క్యూసెక్కులు,భూగర్భ జల కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి 7,357 క్యూసెక్కులు మొత్తంగా 13,119 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా 24 గంటల మిగతా 2లో



సూర్య

శుక్రవారం | 29 సెప్టెంబర్ 2023

## 854.90 అడుగులకు చేరిన శ్రీశైల డ్యాం నీటిమట్టం

(మొదటిపేజీ తరువాయి)

వ్యవధిలో భూగర్భ విద్యుత్ కేంద్రంలో 3.762 మిలియన్ యూనిట్ల విద్యుత్ని ఉత్పత్తి చేశారు. గురువారం సాయంత్రం సమయానికి డ్యాం నీటిమట్టం 854.90 అడుగులుగా నీటి నిల్వ సామర్థ్యం 91.6176 టీఎంసీలుగా నమోదయింది.

## యువతకు స్ఫూర్తి ప్రదాత భగత్‌సింగ్



భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మస్తాన్‌వలి తదితరులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** దేశ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను ప్రసాదించేందుకు భగత్‌సింగ్ చూపిన చొరవ ధైర్య సాహసాలు అసమాన్యమని వికలాంగుల సంక్షేమ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు మస్తాన్‌వలి అన్నారు. నంద్యాల పట్టణంలోని జగజ్జననినగర్‌లో ఉన్న కార్యాలయంలో జరిగిన భగత్‌సింగ్ 116వ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యుడు అస్తమించని బ్రిటీష్ సామ్రాస్యాన్ని గడగడలాడించిన భగత్‌సింగ్‌లను యువత ఆదర్శంగా తీసుకుని దేశరక్షణ, సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలన్నారు. 23సంవత్సరాలలో భరతమాత కోసం ఉరికంబంను ముద్దాడిన వీరుడన్నారు. ఈకార్యక్రమంలో అరిఫ్, నబిరసూల్, కిరణ్‌కుమార్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యకాసా రాష్ట్ర సమితి సభ్యులుగా కాకా భూపేష్ ఎంపిక



కాకా భూపేష్

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఏపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులుగా కాకా భూపేష్‌ను రాష్ట్ర కమిటి ఎంపిక చేసింది.గురువారం బాపట్లలో జరిగిన రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలలో ఆయనను ఎంపిక చేసినట్లు తెలిపారు. అద్యక్ష,కార్యదర్శులుగా కోటేశ్వరరావు, అవులశేఖర్‌లను కమిటి ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. జిల్లా సమితి సభ్యులుగా రంగన్నను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆలూరు మండలానికి చెందిన భూపేష్,రంగన్నలను రాష్ట్ర,జిల్లా సమితి సభ్యులుగా ఎన్నుకవడం పట్ల గ్రామస్థులు,సిపిఐ నాయకులు రామాంజినేయులు, అంజినయ్య, తిమ్మప్ప, రంగస్వామి, గోపాల్, మురళి, వెంకటేష్, రామకృష్ణలు హర్షం వ్యక్తం చేశారు.

### అదృశ్యమైన విద్యార్థులను పట్టుకొని

## ప్రిన్సిపాల్‌కి అప్పగించిన పోలీసులు



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైలం ప్రాజెక్టులోని గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల నుండి చెప్ప కుండా గత ఎనిమిది రోజులుగా పారిపోయిన విద్యార్థులను రెండవ పట్టణ పోలీసులు పట్టుకొని గురువారం ప్రిన్సిపాల్ రెడ్డప్పకు అప్పగించారు. ఎస్సై గంగయ్య యాదవ్ తన సిబ్బందితో గాలించి విద్యార్థులు గుంటూరులో ఉన్నారనే సమాచారంతో పట్టుకున్నారు.కేసు నమోదు చేసిన మరుసటి రోజే వారిని పట్టుకోవటం పట్ల ఎస్సై, పోలీస్ సిబ్బందిని స్థానికంగా పలువురు అభినందిస్తున్నారు.

# తుంగా తీరాన భారీ మట్టి వినాయకుడి నిమజ్జనం



ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు



నిమజ్జన కార్యక్రమాన్ని చిత్రీకరిస్తున్న ప్రజలు

(మొదటిపేజీ తరువాయి)

భక్త జనం మధ్య భారీ మట్టి వినాయకుడిని నిమజ్జనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, నగర మేయర్ బి.వై.రామయ్య, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ఎస్వీ విజయమనోహరి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ విజయమోహన్‌రెడ్డి, కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి భరత్, బీజేపీ రాష్ట్ర నాయకులు కగ్గోలు హరీష్‌బాబు, వినాయక ఉత్సవ కమిటీ కేంద్ర సమన్వయ కమిటీ కార్యదర్శి నాగఫణిశాస్త్రి, వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి, తూముకుంట ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు కోలాటలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. సాయంత్రం నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జన దృశ్యాలను ప్రజలు తమ సెల్‌ఫోన్‌లో బంధించేందుకు ఎగబడ్డారు.





# సర్వమానవాళికి ఆదర్శం మహమ్మద్ ప్రవక్త

(మొదటిపేజీ తరువాయి)

నగర మేయర్ బి.వై.రామయ్య, కేడీసీసీ చైర్మన్ విజయమనోహరి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, ముస్లిం మతపెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త ఇచ్చిన సందేశం ప్రేమ, చదువు గురించి, ఆడవారిని గౌరవించడం గురించి ప్రతి ఒక్కటి పాటించడమే ఆయనకు ఇస్తున్న నిజమైన నివాళి అన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం, మతసామరస్యం ఉండాలన్నారు. నేటి యువత మహమ్మద్ ప్రవక్త అడుగు జాడల్లో నడవాలన్నారు. కొంతమంది ముస్లిం ముస్లిందు ఈద్గా గురించి, వక్ఫ్‌బోర్డు ఆస్తుల గురించి తమ దృష్టికి తేవడం జరిగిందని, వాటిని కాపాడటంతో మా వంతుగా కృషి కలెక్టర్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త సందేశాన్ని పాటిస్తూ ముందు తరాల వారికి సందేశాన్ని తెలపాలన్నారు. కర్నూలు పట్టణంలో వక్ఫ్‌బోర్డు ఆస్తులను కొంతమంది ఆక్రమించుకుంటున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నగర మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత కర్నూలులోనే ముస్లిం జనాభా ఎక్కువగా ఉందని, ఇక్కడ అందరూ సోదర భావంతో కలిసి మెలిసి జీవిస్తున్నారని పేర్కొన్నారు. కేడీసీసీ చైర్మన్ ఎస్వీ విజయ మనోహరి మాట్లాడుతూ కర్నూలుమతసామస్యం చాలా గొప్పదని, వినాయకచవితి, బక్రీద్, క్యాండిల్ లైట్ వంటి పండుగలు కలిసి మెలిసి జరుపుకుంటున్నామని, ఇలా ముందుకు కూడా జరుపుకోవాలన్నారు. ముస్లిం మత గురువులు మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి, ముస్లిం మతపెద్దలు, సెంట్రల్ మిలాడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

### అన్నదాతల సేవలో

# వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గానికి ఒకటి చొప్పున గ్రామీణ ప్రాంతాలో ఏర్పాటవుతున్న వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్ నాణ్ణయత పరీక్షలతో రైతుకు భరోసా కల్పిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలోని మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు, ఆదోని, వైఎస్సార్ టెస్టింగ్ ల్యాబ్స్, ఎమ్మిగనూరులో విత్తనానికి సంబంధించి పరీక్షలు, కర్నూలులో పురుగుల మందులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఆరు కేంద్రాలు రైతులకు సేవలు అందిస్తుండగా కోడుమూరు నియోజకవర్గంలోని ల్యాబ్ కూడా త్వరలో వినియోగంలోకి రానుంది. ఆర్బీకేల ద్వారా సరఫరా చేసే ఇన్‌పుట్స్‌లో శాంపిల్‌ను ఇక్కడ పరీక్షించుకునే సదుపాయం ఉండటం వల్ల రైతుల్లో నమ్మకం పెరుగుతోంది. సొంతంగా తయారు చేసుకున్న విత్తనమైనా, మార్కెట్‌లో కొనుగోలు చేసినవైనా నేరుగా ఈ ల్యాబ్‌కు వెళ్లి నాణ్యతను ఉచితంగా పరీక్షించుకోవచ్చు. విత్తనమే కాకుండా ఎరువులు, పురుగుల మందుల నాణ్యతను కూడా పరీక్షించుకొని ధీమాగా సాగు పనులు చేపట్టవచ్చు. ఇప్పటికే రైతు భరోసా కేంద్రాలతో చాలా సేవలు రైతులకు సులువుగా చేరువయ్యాయి. ఇప్పుడు ఈ ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లతో వ్యవసాయం మరింత సులువు కానుంది.

**ఎందుకీ ల్యాబ్‌లు..?**

– గతంలో ఎరువులు, విత్తనాల నాణ్యత పరీక్షల కోసం ఇతర జిల్లాలకు పంపాల్సి వచ్చేది. దీంతో అక్కడి నుంచి రిపోర్టు వచ్చే సరికి దాదాపు 30 నుంచి 45రోజుల సమయం పట్టేది. దీంతో చాలామంది రైతులు మార్కెట్‌లో కొన్న వాటిని పరీక్షించుకుండానే వినియోగంచుకొని మోసపోయేవారు.

– ప్రభుత్వం ఏర్పాటు చసిన ఈ ల్యాబ్‌లతో అలాంటి దురవస్థలు ఇక ఉండవు.

– విత్తనాలు, ఎరువుల, పురు గుల మందుల నాణ్యతతోపాటు ఆక్వా సాగు చేసే రైతులు కూడా తాము చేపల సాగుకు వినియోగించే మట్టి, నీరు వంటివి ఇక్కడ పరీక్షించుకోవచ్చు. సీడ్, ఫీడ్ వంటి పరీక్షలు కూడా జరుగుతాయి.

– జిల్లాలో అధిక శాతం మంది వ్యవసాయంతోపాటు మరోవైపు పాడి పరిశ్రమపైన కూడా ఆధారపడి జీవిస్తున్నారు. వీరు పశువులకు సంబంధించిన రక్తం, పేడ, వాటికి ఉండే రోగాలతోపాటు పాలు నాణ్యత వంటి కూడా ఈ ల్యాబ్‌లో పరీక్షించుకోవచ్చు.

– ఈ ల్యాబ్ పూర్తిగా వ్యవసాయ శాఖ ప్రాంతీయ వ్యవసాయ సంచాలకులు, ఇద్దరు వ్యవసాయాధికారుల పర్యవేక్షలో పనిచేస్తుంది.

**శాశ్వత వ్యవస్థ.. సీఎం సంకల్పం:**

రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్స్ ఇవ్వడానికి శాశ్వతంగా ఓ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నది ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి సంకల్పం. ఇందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ ల్యాబ్స్ తీసుకవచ్చారు. జిల్లాలో మొత్తం ఏడు ల్యాబ్స్‌లో ఆరు వినియోగంలో ఉన్నాయి. వీలైనంత త్వరలో మరొకటి పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

**వ్యవసాయ రంగానికి అండగా:**

**రైతు చిన్న హను మంతు, కపటి గ్రామం, ఆదోని మండలం, కర్నూలు జిల్లా.**



వ్యవసాయ రంగానికి అండగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ ల్యాబ్స్‌ను ఏర్పాటు చేయడంతో సంతోషించదగ్గ విషయం. ఈ జిల్లాలో వ్యవసాయ రంగం తోపాటు పాడి రంగాల్లో రైతులు ఆధారపడి జీవిస్తున్నారు. అందుకు అనుగుణంగా ఆయా ప్రాంతాలను బట్టి ల్యాబ్ లను ఏర్పాటు చేయడం మంచి పరిణామం.

**ల్యాబ్‌లో ఎన్నో ఉపయోగాలు:**

**రైతు గొల్ల వీరేష్, హన్వాల్ గ్రామం, ఆదోని మండలం. కర్నూలు జిల్లా.**



వేరుసెనగ విత్తనాన్ని ఆదోని ల్యాబ్‌లో పరీక్షించి చూసుకున్నా. బాగా మొలకెత్తుతుందని నిర్ధారణ కావడంతో విత్తుకున్నా. పంట బాగుంది. చాలా ఆనంగా ఉంది. ఈ ల్యాబ్‌లు రైతులకు ఎంతో ఉపయోగం.

**ధైర్యంగా వాడాను:**

**రైతు ఈరన్న చిన్న హరివరం గ్రామం, ఆదోని మండలం. కర్నూలు జిల్లా.**



గత సీజన్‌లో వాడగా మిలిగిన ఎరువుల నాణ్యతపై అనుమానం రావడంతో అగ్రి ల్యాబ్‌లో పరీక్షించుకున్నా. నాణ్యత బాగుందని నిర్ధారణ కావడంతో ఎలాంటి సందేహం లేకుండా ధైర్యంగా వాడాను. రైతులకు చేరువలో ఇంత అద్భుతమైన సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకవచ్చిన ప్రభుత్వానికి రైతులు రుణపడి ఉంటారు. సీఎం సార్‌కు కృతజ్ఞతలు.

# గొప్ప మానవతావాది గుర్రం జాషువా

**సామాజిక చైతన్యం జాషువా కవిత్వం..**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** సామాజిక చైతన్యం కోసం అక్షరాస్త్రాలు సంధించిన అభ్యుదయ కవి గుర్రం జాషువా అని సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. పద్మభూషణ్, నవయుగ కవి చక్రవర్తి, గుర్రం జాషువా128వ జయంతి సందర్భంగా గురువారం సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో నంద్యాల ఎన్జీవోస్ హెూంలో“మానవతావాదిజాషువా “అనే అంశంపై సదస్సు నిర్వహించారు .పట్టణంలోని పలు సాహితీ సంస్థల ప్రతినిధులు, సాహిత్యాభిమానులు ఉపాధ్యాయులు జాషువా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. చర్చా కార్యక్రమంలో ఎన్జీవో సంఘం అధ్యక్ష కార్యదర్శులు మణిశేఖర్ రెడ్డి, హుస్సేన్ రెడ్డి సామాజికవేత్త లింగస్వామి ఎంఈఓ రామసుబ్బయ్య సాహితీ స్రవంతి కార్యదర్శి మాదాల శ్రీనివాసులు తెలుగు పండిట్ అన్నెం శ్రీనివాసరెడ్డి శేషఫణి ,రామసుబ్బయ్య పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ గబ్బిలం కావ్యంతో కావ్య ప్రపంచంలో గర్జన చేసిన గుర్రం జాషువాను అందరూ స్మరించుకోవాల్సిన అవసరముందన్నారు .తెలుగు సాహితీక్షేత్రంలో నంద్యాల కీర్తిని ఇనుమడింపజేస్తున్న కవి కొప్పుల ప్రసాదను రంగస్థల రంగంలో మేటిగా నిలిచిన గాయకుడు నరసింహులును సాహితీ స్రవంతి కార్యవర్గం ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు. జాషువా పద్య పఠనపోటీలో విజేతలుగా నిలిచిన బాలా అకాడమీ విద్యార్థులు సుహేల్, హర్షితలకు బహుమతి ప్రధానం చేశారు. సామాజికవేత్త లింగస్వామి మాట్లాడుతూ జాషువా కవిత్వము వర్ణ ,వర్గ వివక్షతను చీల్చి చెండాడి సమ సమాజ నిర్మాణానికి దోహదపడిందన్నారు డాక్టర్ నీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాషువా కవిత్వంలో ప్రతి అక్షరము మానవతావాదాన్ని ప్రతిబింబిస్తుందన్నారు నిలువెత్తు సామాజిక స్పృహకు నిదర్శనంగా నిలిచిన జాషువా జీవితంపై కవులు గ్రంధే నరేంద్ర, నీలకంఠమాచారి, మాబుబాషా ప్రసాద్ ,రఫీ తమ కవితా గళాలతో ఘన నివాళులర్పించారు.

# ఎండోమెంట్ రికార్డు అసిస్టెంట్ పై ఫోర్జరీ కేసు నమోదు

**– రూ. 6లక్షలు స్వాహా**

**కర్నూలుక్రైం,మేజర్‌న్యూస్ :** నగరంలోని గుత్తి పెట్రోల్ బంకు వద్ద ఉన్న ఎండోమెంట్ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా (అటెండర్) విధులు నిర్వహిస్తున్న ఏ.సాయి చరణ్ పై ఫోర్జరీ, చీటింగ్ కేసు నమోదు చేసినట్లు నాల్గవ పట్టణ ఎస్సై మధుసూధన్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పాత కల్లూరులోని ఈశ్వర వీరభద్రలింగేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన దేవుని మాన్యానికి వస్తున్న ఆదాయం, పొలం కౌలు డబ్బులను దాదాపు రూ.6లక్షల 8వేల 128 రూపాయలను రికార్డు అసిస్టెంట్ సాయి చరణ్ ,ఎగ్జిక్యూటివ్ అధికారి ప్రసన్న లక్ష్మీకి తెలియకుండా చెక్కులలో ఫోర్జరీ చేసి విడతల వారిగా డ్రా చేసుకున్నాడని,మొదటి సారి 2023 7వ నెల 5వ తేదిన రూ.5లక్షలు, చివరి సారిగా ఈ నెల 15 వతేదిన మిగిలిన డబ్బులను డ్రా చేసుకున్నాడని తెలిపారు. విషయం తెలుసుకున్న ఈఓ ప్రసన్నలక్ష్మీ గురువారం స్థానిక నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌లను ఆశ్రయించి సాయిచరణ్ చేసిన ఫోర్జరీ సంతకాలను ,డబ్బులు డ్రా చేసుకున్న వివరాలను సాక్ష్యాలతో పోలీసులకు తెలియజేశారని తెలిపారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు సాయి చరణ్ పై ఫోర్జరీ,చీటింగ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మధుసూధన్ తెలిపారు.

# రాజకీయ కక్ష్య సాధింపులో భాగమే అక్రమ అరెస్ట్

**టిడిపి మండల అధ్యక్షుడు టి.బలరాంగౌడ్**



**ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టిడిపి నాయకులు**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సర కాలంలోనే భ్రష్టుపట్టించిన వైకాపాను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజలకు తెలియజేస్తూ ప్రజాధరణ పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని రాజకీయకక్ష్య సాధింపులో భాగంగానే అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగిందని వెల్దుర్తి మండల టిడిపి అధ్యక్షులు టి.బలరాంగౌడ్ ఆరోపించారు. పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కేఈ.శ్యాంబాబు ఆదేశాలను సారం గురువారం పట్టణంలో అక్రమ అరెస్ట్‌కు నిరసనగా నల్లకండువాలను ధరించి ఇంటింటికి తిరుగుతూ బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టి.బలరాంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే 2024 ఎన్నికలలో వైకాపాను సాగనంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఎస్సి సెల్ అధ్యక్షులు ఎర్ర బజారన్న, తెలుగుయువత అధ్యక్షులు సుధాక ర్‌గౌడ్, మోష, ఐటిడిపి మండల కన్వీనర్ బి.రామాంజినేయులు, బూత్ ఇంచార్జ్‌లు చరణ్, మహేష్, చందు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు

**– బుల్లెట్ వాహనాల సైలెన్సర్లు ధ్వంసం**

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** శబ్ద కాలుష్యంతో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నంద్యాల టౌన్ డిఎస్పీ మహేశ్వరరెడ్డి హెచ్చరించారు. గురువారం అధిక శబ్దాలు కలిగించే బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను ప్రభుత్వ కళాశాల మైదానంలో రోడ్డు రోలర్‌తో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. అధిక శబ్దాన్ని కలిగించే 59 బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి ధ్వంసం చేసినట్లు తెలిపారు. అధిక శబ్దాల వాహనాలతో హార్ట్ పేషంట్లకు వయస్సు పైబడిన వారికి ఇబ్బందులు వస్తున్నాయన్నారు. బుల్లెట్ వాహనదారులు తమ వాహనాలకు సాధారణ సైలెన్సర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అధిక శబ్దాన్ని కలిగించే సైలెన్సర్లతో తిరిగి వాహనాలను మోటారు వెహికల్ చట్టం మేరకు అధిక జరిమానతోపాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.



**సైలెన్సర్లను ధ్వంసం చేస్తున్న దృశ్యం**

తల్లిదండ్రులు తమ పిల్లలు వాడే వాహనాలను వాహనాల సైలెన్సర్లపై నిఘా వేసి కౌన్సిలింగ్ ఇచ్చి శబ్ద కాలుష్యం వల్ల కలిగే దుష్ప్రరిణామాలను వివరించి పోలీసుశాఖకు సహకరించాలని డిఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# తేనేటీగల దాడి..ఒకరు మృతి

**బాలుడి పరిస్థితి విషమం**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పిఆర్.పల్లె గ్రామంలో తేనేటీగల దాడిలో ఒకర మృతి చెందగా, బాలుడి పరిస్థితి విషయమంగా ఉందని, మరొకరికి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. వివరాలలోకి వెళితే గురువారం గ్రామానికి చెందిన ఫక్రున్‌బీ అనే మహిళ తన కుమారుడు మహబూబ్‌భాష, మనవడు షఫితో కలిసి పొలం దగ్గరకు వెళ్ళింది. పొలంలో పొగ పెట్టడంతో సమీపంలో ఉన్న తేనేటీగలు ఒక్కసారిగా ముగ్గురిపై దాడి చేశాయి. దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలైయ్యాయి. ఫక్రున్‌బీని ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో ఆమె మృతి చెందగా, కుమారుడు మహబూబ్‌భాషకు తీవ్రంగా గాయాలైయ్యాయి, మనవడు షఫి పరిస్థితి విషమంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.



**తేనెటిగల దాడిలో మృతి చెందిన ఫక్రున్‌బీ(ఫైల్‌ఫోటో)**




# స్వామినాథన్ మృతి తీరని లోటు..

**వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కృషి ప్రశంసనీయం..**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** హరిత విప్లవ పితామహుడు ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్.ఎస్. స్వామినాథన్ మరణము వ్యవసాయ రంగానికి తీరని లోటని విశ్రాంత అంతర్జాతీయ శాస్త్రవేత్త నంది రైతు సమాఖ్య గౌరవ సలహాదారులు డా. కాదరబాద్ రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ఆహార వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు స్వామినాథన్ కృషి చేశారని అధిక దిగుబడినిచ్చే వరి రకాలను అభివృద్ధి చేయడంలో స్వామినాథన్ కీలక పాత్ర పోషించారని రవీంద్రనాథ్ గుర్తు చేశారు. స్వామినాథన్ కృషి వల్ల తక్కువ ఆదాయం గల రైతులు ఎక్కువ దిగుబడి సాధించారని తెలిపారు .నేటి శాస్త్రవేత్తలు ఆయన మార్గంలో పయనించి దేశాభివృద్ధి కృషి చేయాలన్నారు. నంది రైతు సమాఖ్య అధ్యక్షులు ఉమామహేశ్వర రెడ్డి కార్యదర్శి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి విశ్రాంత శాస్త్రవేత్త నాగరాజరావు తదితరులు స్వామినాథన్ మృతి పట్ల సంతాపం ప్రకటించారు.

# ముచ్చుమర్రి బాంబుల కేసులో ముద్దాయిలు అరెస్ట్



**కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ**

**నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన ఆశన్నగారి మధు ఇంటిలోని నీళ్ళ ట్యాంక్‌లో జులై నెలలో నాటు బాంబులు లభ్యమయ్యాయి. ఈ సంఘటన ముచ్చుమర్రిలో కలకలం రేపింది. దీనిపై ఆశన్నగారి మధు ఇంట్లో అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇందు లో నిందితులైన ఆశన్నగారి పెద్ద రంగన్న, ఆశన్నగారి చిన్న రంగన్న, షేక్ కరీం, ఓయ చిన్న దంతాలు, మల్యాల పఠాన్ బషీర్, కాటం చిన్న నాగన్న, వందనం వెంకట రమణలను గురువారం ఉదయం నందికొట్కూరు పట్టణంలోని కర్నూలు రోడ్డులోని మదరస సమీపంలో అరెస్ట్ చేశామని, ముచ్చుమర్రిలోని పెద్ద రంగడు ఇంటి వెన కాల నాలుగు నాటు బాంబులు లభ్యం అయ్యాయని నందికొట్కూరు రూరల్ సీఐ విజయ భాస్కర్ తెలిపారు.గురువారం నందికొట్కూరు పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన కేసు వివరాలు తెలియజేశారు. ముచ్చుమర్రి గ్రామానికి చెందిన ఆశన్నగారి మధుకు, చిన్న రంగస్వామి, పెద్ద రంగస్వామికి ఇదివరకే గొడవలు ఉన్నాయని, ఈ నేపథ్యంలోనే ఆశన్నగారి మధును కేసులో ఇరికించాలనే ఉద్దేశ్యంతో మిగతా ముద్దాయిలతో కలసి కుట్ర పన్ని బాంబులను మధు ఇంటిలోని నీటి ట్యాంక్‌లో ఉంచారని సీఐ తెలిపారు. ఈ కేసులో ఇంకా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయాల్సి ఉందని తెలిపారు.

# వింత మేక పిల్ల జననం




**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :**

ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో వింత మేక పిల్ల జన్మించింది. ఎనిమిది కాళ్లు, నాలుగు చెవులు, రెండు భాగాల అవయాలతో మేక పిల్ల జన్మించడంతో చూసేందుకు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు ఎగబడ్డారు. 40సంవత్సరాల నుంచుఇ ఇలాంటి జననం చూడలేదని జీవాల యజమాని సుబ్బరాయుడు తెలిపారు. పుట్టిన గంటకే మేక పల్లి మృతి చెందినట్లు యజమాని తెలిపారు.

# స్టాప్.. వాష్ .. మరియు గో కార్యక్రమం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:**

ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతిరోజు తెల్లవారుజామున 2 గంటల నుండి 4గంటల వరకు జమ్మలముడుగు జంక్షన్ వద్ద స్టాప్.. వాష్ .. మరియు గో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ క్రమంలో నిద్రమత్తులో ఉన్న వివిధ వాహనాలను ఆపి ఆయా డ్రైవర్లను మంచినీటితో మొహం కడుక్కునేలా చెయ్యడం, రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరగకుండా ఉండేలా తగిన సూచనలు ఇచ్చి పంపడం జరుగుతున్నది. అదే విధంగా ఎక్కడైనా ఏదైనా ప్రమాదం జరిగిన యెడల వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకెళ్లడం ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చెయడం వంటివి చేయడానికి నలుగురు సిబ్బందిని ఏర్పాటు చేసి సిబ్బందికి ముందస్తు చర్యల నిమిత్తం రేడియం జాకెట్స్ , కోన్స్, బ్యాటన్స్, లైట్స్ ఏర్పాటు చేయబడింది. సదరు వాహనం 24/7 తిరుగుచూ ఉంటుందని తెలిపారు.



**డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు**

# బాబు కోసం టీడీపీ ప్రజా ప్రతినిధుల దీక్ష


కొనసాగుతున్న రిలేనిరాహారదీక్ష

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బాబుతో నేను బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల ఆధ్వర్యంలో 16వ రోజు రిలే నిరాహారదీక్ష కొనసాగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరశిస్తూ 16రోజులుగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ రిలేనిరాహారదీక్షలో పాల్గొంటూ వస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ కేసులు పెట్టి చంద్రబాబును అరెస్టు చేశారని ఆయన బయటికి వచ్చే వరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగుతాయని తెలిపారు. వీరి దీక్షకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరి మద్దతు తెల్పుతూ దీక్షలో కూర్చున్నారు. దీక్షా అనంతరం వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు శీనయ్య, లాయర్ నాగేంద్ర, బురానుద్దీన్, అల్తాఫ్, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటికి వస్తారు..

**– మాజీ ఎంఎల్‌ఏ కోట్ల సుజాతమ్మ.**
**– ఈడిగ కుల బాంధవుల రిలే దీక్షలో పాల్గొన్న కోట్ల సుజాతమ్మ..**

**ఆలూరు,మేజర్ న్యూస్‌:**

తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులనుండి కడిగిన ముత్యంలా బాబు బయటికి వస్తారని ఆలూరు టిడిపి ఇంచార్జి మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ అన్నారు.గురువారం ఆలూరులో 18వ రోజు ఈడిగ కుల భాందవులు చేపట్టిన రిలే దీక్షలో వారు పాల్గొని మద్దతు పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బాబుపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారని కోర్టులను సైతం సిఎం ఆదేశిస్తున్నట్లు కనపడుతుందని మాజీ సిఎంను అరెస్టు విషయంలో ప్రభుత్వం పాటించాల్సిన నిభందనలు పాటించకుండా ఆయనను ఇబ్బందులకు గురి చేశారన్నారు. దేశంలో బాబుకు మద్దతుగా అన్ని రాష్ట్రాల్లో ఐటి ఉద్యోగులు మద్దతు పలకడానికి ఏపికి వచ్చేవారిని అడ్డుకుంటున్నారని మళ్లీ లోకేష్‌ను అరెస్టు చేస్తామని సిఐడి అధికారులు అంటున్నారని అంటే ప్రభుత్వ పనితీరు ఎలాఉందో కనపడుతుందన్నారు.చంద్రబాబును, లోకేష్‌ను అక్రమ కేసుల్లో ఇరికించి ఎన్నికల్లో గెలవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని ప్రజలు వైసిపికి బుద్ధి చెబుతారన్నారు.కార్యక్రమంలో దేవనకొండ మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడు,వెంకటస్వామిగౌడు, కుమార్ గౌడు, రామదాసుగౌడు,మాలిక్,గిడ్డయ్య,మల్లికార్జున, రాజవేఖర్, రాజ. గోపాల్ గౌడు,తెదేపా నాయకులు మండల కన్వీనర్ అశోక్‌యాదవ్, రఘురెడ్డి, దేవేంద్ర,నాగరాజు,శేఖర్,రాము యాదవ్,మనోహర్,బెట్టింగ్ రాజులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌ఏ కోట్ల సుజాతమ్మ,

# పారిశుద్ధ్యం లోపించడం వల్లే వ్యాధులు ప్రబలుతున్నాయి

**మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రామలింగారెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో పారిశుధ్య లోపం వల్లనే వ్యాధులు చలి జ్వరాలు మలేరియా టైఫాయిడ్ డెంగ్యూలు ప్రభలుతున్నాయని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కారణంగా అంటు వ్యాధులు ప్రభలుతున్నాయని, పారిశుద్ధ్య లోపం కారణంగా ఇవి మరింత ప్రభలే అవకాశం ఉందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆయా అవార్డు కౌన్సిలర్లు తమ వార్డు పరిధిలోని పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. కౌన్సిలర్లకు తమ వార్డుల పరిధిలో స్వేచ్ఛను ఇవ్వడంతో పాటు బాధ్యతలు ఇవ్వడం వల్ల పారిశుధ్య లోపాన్ని నివారించవచ్చన్నారు. ప్రజలు, కౌన్సిలర్లు, కార్మికులు, మున్సిపాలిటీ అధికారుల భాగస్వామ్యంతోనే మున్సిపాలిటీలో పారిశుధ్యలో పని నివారించవచ్చు అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నాయకు రసూల్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబులు ఉన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు


భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** విప్లవవీరుడు భగత్ సింగ్ 116 వ జయంతి వేడుకలు గురు వారం మెగా ఫ్యాన్స్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఈసందర్భంగా తాలూ కా అధ్యక్షులు రాహుల్ సాగర్ కార్యదర్శి భర త్ సాగర్,లు మాట్లాడుతూ భారతదేశం గర్వి ంచదగ్గ స్వాతంత్ర సమరయోధుడు భగత్ సిం గ్ అని ఆయన పోరాట స్ఫూర్తి ఎంతో మందికి ఆదర్శం అన్నారు. మన దేశానికి భగత్ సింగ్ చేసిన త్యాగం వేల కట్టలేదని కనుక ప్రతి ఒక్క రూ భగత్ సింగ్ గారి జీవన విధానాన్ని ఆదర్శంగా తీసుకోని ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత అనుసరించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దత్తు, శివ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మన గుండె.. మన ఆరోగ్యం.. మన బాధ్యత..

**- శరీరం లోని అన్ని భాగాల కన్నా గుండె నే అత్యంత కీలకం..**
**- నేడు వరల్డ్ హార్ట్ డే**
**- ప్రజల ఆరోగ్యకరమైన హృదయమే ఇండస్ గుండె ఆసుపత్రి ధ్యేయం**
**- ఇండస్ గుండె ఆసుపత్రి హృద్రోగ నిపుణులు డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ జహంగీర్ బాషా, చైతన్య,డాక్టర్ మురళీ కృష్ణ.**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** ప్రపంచంలో హృదయ సంబంధిత జబ్బులు మరియు గుండెపోటుతో ఏటా దాదాపు 20 మిలియన్ మంది ప్రజలు మరణిస్తున్నారు. దీనిని నిరోధించటానికే 'వరల్డ్ హార్ట్ డే' ఆవిర్భవించింది. ప్రజలలో అవగాహనను పెంచటం ద్వారా గుండె సంబంధిత వ్యాధులను అరికట్టటమే ధ్యేయంగా దీనిని ప్రారంభించారు. ఈ ఏడాది 'వరల్డ్ హార్ట్ డే' సందర్భంగాహృదయాన్ని ఉపయోగించండి, హృదయాన్ని తెలుసుకోండి అన్న నినాదంతో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పలుకార్యక్రమాలనునిర్వహించనున్నాయి. ఇందులో భాగంగా ఇండస్ గుండె ఆసుపత్రి ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ జహంగీర్ బాషా, చైతన్య,డాక్టర్ మురళీ కృష్ణ లతో మేజర్ న్యూస్ ముఖాముఖి..


ఇండస్ గుండె ఆసుపత్రి హృద్రోగ నిపుణులు డాక్టర్ జహంగీర్ భాషా,డాక్టర్ కృష్ణ చైతన్య,డాక్టర్ మురళీ కృష్ణ

**ప్ర :** డాక్టర్ గారూ..గుండె జబ్బులకు ప్రధాన కారణాలు ఏమిటో వివరిస్తారా?

**జ:** గుండెజబ్బులు రావటానికి ప్రధాన కారణాలు చాలానే ఉన్నాయి. మధుమేహం, రక్తపోటు, పొగత్రాగటం,అధిక కొవ్వు, అధిక బరువు, ఒత్తిడి,వ్యాయామం చేయకపోవటం వంటి కారణాలు ప్రధానమైనవి.

**ప్ర:** ఈఆధునిక కాలంలో గుండె జబ్బులపై ప్రజలలో అవగాహన పెరిగిందా?

**జ:** ప్రస్తుతం ప్రజల్లో గుండెను ఆరోగ్యంగా ఎలా ఉంచుకోవాలన్నదాని పై కొంతమేర అవగాహన పెరిగింది.

**ప్ర:** మునుపటికి, నేటికి గుండె జబ్బుల బారిన పడే వారి నిష్పత్తి తగ్గిందంటారా?

**జ:** ఇదివరకు పురుషులు మాత్రమే ఎక్కువగా గుండె జబ్బులకు గురయ్యేవారు. అయితే ఇప్పుడు మహిళలలో కూడా గుండె జబ్బులు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**ప్ర:** మరి చిన్నపిల్లల మాటేమిటి?

**జ:** సహజంగా చిన్నపిల్లల్లో తలెత్తే హృదయ సంబంధిత వ్యాధులు వంశపారంపర్యంగా సంక్రమించేవిగా ఉంటున్నాయి. అదేవిధంగా పుట్టుకతో వచ్చే వ్యాధులు కూడా ఉంటున్నాయి.

**ప్ర:** అసలు గుండెకు సంబంధించిన సమస్య ఉన్నట్లు తెలుసుకోవటమెలాగా?

**జ:** ఉదర సంబంధిత నొప్పి రావటం, అసాధారణమైన నాడీ స్పందన, గుండెపోటు, ఆయాసం, ఆకలి మందగించటం,శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తటం, ఛాతీ నొప్పి,చర్మం నీలి వర్ణంలోకి మారటం, మానసిక వ్యాకులత, కళ్లు తిరగటం, శ్వాసావరోధం, వంటికి నీరు చేరటం, మూర్ఛిల్లటం, వేగమైన హృదయ స్పందన, జ్వరం, దగ్గుతోపాటు రక్తంపడటం, కండరాలు బిగుతుగా మారటం, బరువు పెరగటం, బరువు తగ్గటం వంటివి వాటిని మనంహృదయ సంబంధిత సమస్యలకు సంబంధించి లక్షణాలుగా చెప్పుకోవచ్చు.




**ప్ర:** గుండెను కాపాడుకోవటానికి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

**జ:** ధూమపానం అలవాటునుమానుకోవాలి. ప్రతి రోజూ అరగంటసేపు నడక అలవాటును తప్పక పాటిం చాలి. రక్తపోటు మరియు మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవాలి. టెన్షన్‌ను విడనాడాలి. ఎల్లప్పుడూ సమతుల ఆహారాన్ని తీసుకోవాలి. ఆశావహ దృక్పథాన్ని అలవరుచుకోవాలి.

**ప్ర.**పురుషుల్లోని గుండెపోటు లక్షణాలతో పోలిస్తే మహిళల్లో అవి వేరుగా ఎలా ఉంటాయి?

**జ.**సాధారణంగా గుండెపోటు అంటే ఛాతీలో తీవ్రమైన నొప్పి వస్తుందని మనలో చాలా మందికి తెలిసిన విషయమే. ఛాతీకి మధ్య భాగంలో గుండెపట్టేసినట్లుగానో, గుండెను నొక్కేసినట్లుగానో నొప్పి వస్తూ, అది క్రమంగా మెడ లేదా భుజం లేదా దవడ వైపునకు పాకుతుందని తెలిసిందే. దాంతోపాటు చెమటలు పట్టడం, ఊపిరి అందకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలన్నీ పురుషుల్లో చాలా సాధారణం. మహిళల్లో గుండెపోటు వచ్చినప్పుడు కూడా ఈ లక్షణాలు కనిపించవచ్చు.అయితే 50 శాతం మందిలో ఈ సాధారణ లక్షణాలు కనిపించకపోవచ్చు. కొందరిలో అవి తీవ్రమైన నీరసం,ఊపిరి అందకపోవడం, పొట్ట పైభాగంలో అసౌకర్యంగా ఉండటం, దవడనొప్పి, గొంతులో నొప్పి లేదా భుజంలో నొప్పి వంటివి కనిపించవచ్చు. మరి కొందరిలో ఎలాంటి నొప్పి లేకుండానే గుండెపోటు రావచ్చు. పై లక్షణాలేవీ గుండెకు సంబంధించినవిగా కనిపించకపోవడంతో చాలా మంది వాటిని నిర్లక్ష్యంచేస్తుంటారు.ఇలాంటిలక్షణాలు కనిపించినప్పుడు ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. తక్షణం డాక్టర్ను సంప్రదించి, అవసరాన్ని బట్టి తగిన పరీక్షలు చేయించు కోవాలి.సాధారణంగా గుండె జబ్బులు పురుషులకే వస్తాయనిచాలామందిలో ఒక అపోహ. అది వాస్తవం కాదు.గుండెజబ్బులు మహిళల్లో నూ చాలా సాధారణంగా కనిపిస్తుంటాయి. సాధారణంగా ఇది రుతుస్రావం ఆగిన తర్వాత మహిళల్లో గుండె జబ్బులు ఎక్కువగా కనిపిస్తుంది.సాధారణంగా గుండెపోటులో ఉండే సహజ లక్షణాలు మహిళ ల్లో పెద్దగా కనిపించకపోవడం వల్లనే చాలా మంది స్త్రీలు దాన్ని గుర్తించకపోవడంతో ప్రమాదకరమైన పరి స్థితికి చేరుకునే అవకాశాలు ఎక్కువ.అందుకే గుండె జబ్బుల విషయంలో మహిళలు మరింత లక్షణాలను పరిశీలించుకొని అవసరమైన పరీక్షలు చేయించుకోవ డం అవసరం. రుతుస్రావం ఆగడానికీ, గుండెజబ్బులు వచ్చే అవకాశాలు మరింత ఎక్కువ. దీనికి ఒక కారణం ఉంది.. ఈస్ట్రోజెన్ హార్మోన్ స్రావం కారణంగా స్త్రీలకు గుండె జబ్బుల నుంచి రక్షణ కలుగుతుంది.అందుకే స్త్రీలలో మెనో పాజ్ రుతుస్రావం ఆగే వయసు వరకు (అదే వయసులో ఉండే పురుషులతో–పోల్చినప్పుడు) గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి.

**ప్ర:** గుండె జబ్బులు రాకుండా ఎటువంటి ఆహారాన్ని తీసుకోవాలో వివరంగా చెపుతారా?

**జ:** ప్రధానంగా అధికంగా నూనెల వాడటాన్ని తగ్గించుకోవాలి. దీంతోపాటు తాజా పండ్లను, కూరగాయలను తీసుకోవాలి..

**ప్ర:** సాధారణ ప్రజానీకానికి హృద్రోగాలపై అవగాహనా సదస్సులవంటివేమైనా నిర్వహిస్తున్నారా?

**జ:** గుండె జబ్బుల అవగాహన సదస్సులలో పాల్గొని ప్రజలకు గుండె జబ్బుల పై అవగాహన కల్పిస్తున్నాము. అవకాశం ఉన్నప్పుడల్లా ఇటువంటి సదస్సుల్లో పాల్గొని తద్వారా ప్రజలను జాగృతం చేయటం జరుగుతోంది.

# కొనసాగుతున్న తెదేపా దీక్షలు


దీక్షలో పాల్గొన్న టిడిపి నాయకులు

**ఆళ్లగడ్డ,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ బాబుకు తోడుగా మేము సైతం అంటూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు ఆళ్లగడ్డలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో కొనసాగుతున్నా యి. గురువారం చాగలమర్రికి చెందిన తెదేపా నాయకులు, పలువురు కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్సర్ భాష, సల్లా నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి మనుగడే మహ్మద్ ప్రవక్త మార్గం..


ఆసారే ముబారక్ కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** మానవజాతిశాంతిమనుగడే మహమ్మద్ ప్రవక్త మార్గమని గుటుపల్లె దర్గా పీఠాధిపతి సయ్యద్ ఇద్రుస్ భాష ఖాద్రి పేర్కొన్నారు. పట్టణం లోని మిలిటరీ కాలనీలో గౌసే ఆజం మసీదులో మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇద్రుస్ భాష సాహెబ్ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త చిహ్నమైన ఆసారే ముబారక్ ప్రదర్శించారు. ముస్లిం సోదరులు తొలగించేందుకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ మానవ జాతి మనుగడకు మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జాగీర్దార్ సాక్రన్ సాహెబ్, అహ్మద్ సాహెబ్, షఫీ, హబీబీ సాహెబ్, రహిమాన్, ఇంతియాజ్, అలీ,మాక్బుల్ పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని జామియా మస్జిద్ సమీపంలోని ఆసారే షరీఫ్ నందు గురువారం మహమ్మద్ ప్రవక్త జన్మదినమైనమిలాద్-ఉన్-నబి పండుగను ముస్లిం సోదర, సోదరిమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొన్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ ప్రవక్త తల నీలాలను భక్తుల మధ్య ప్రదర్శించారు. భక్తులు తలనీలాలను చూసి తరించారు. ఈ సందర్భంగా ఆసారే షరీఫ్ నందు స్థానిక బుగ్గరస్తా వీధికి చెందిన ప్యారేభాయి గారి షరీఫ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఖాజీ లాలుమియ్య ఖాద్రీ, ఖాజీ ఖాజాపీర్, ఖాజీ ఖమురుద్దీన్, ఖాజీ ఖలీల్, ఖాజీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్ -ఉన్ -నబీ వేడుకలు


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్:** మిలాద్- ఉన్ -నబి మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెల్పుతూ బనగానపల్లె పట్టణంలో ముస్లీం సోదరులు ఘనంగా మిలాద్ ఉన్ నబి జరుపుకున్నారు. అల్లామా మౌలానా హఫీజ్ - క్వారీ సయ్యద్ అబ్దుల్లా అబ్‌దాల్ హసనీ అల్ హుసేని, అల్ ఖద్రీ సాహేబ్ వారి సయ్యదా నసీమ్ ఖాన్ ఖా ఎ జెండావాలే సాహేబ్ ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొని మతపెద్దలను పూలమాలతో సత్కరించి మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.

## మహమ్మద్ ప్రవక్త మానవాళికి స్ఫూర్తిదాయకం..ముస్లిం మత పెద్దలు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:**
ప్రస్తుత మానవాళికి మహమ్మద్ ప్రవక్త స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ముస్లిం మతపెద్దలు సూచించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించు కొని గురువారం వెల్దుర్తి పట్టణంలోని సిహెచ్‌సి ఆసుపత్రి నందు ఆసుపత్రి సూపరిం డెంట్ డాక్టర్ ఎం.బాలచంద్రారెడ్డి, డాక్టర్ రంగస్వామిల చేతుల మీదుగా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేయడం జరిగిందని ముస్లిం మైనార్టీ మండల కన్వీనర్ గట్టు ఆరీఫ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు సయ్యద్‌తాజుద్దీన్‌ఖాదిరి, ముస్లిం మైనార్టీ నాయకులు చికెన్ మౌలాలి, ఈదురుభాష, మహబూబ్‌హుస్సేన్, అడ్వకేట్ షేక్షావలి, డాక్టర్ దస్తగిరిసాహెబ్, సుల్తాన్, మక్బుల్, హసన్‌భాష, హఫీజ్, హఖాని, బషీర్ తదితరులు పాల్గొన్నారు.


ఆసుపత్రిలో బ్రెడ్లు, పండ్లు పంపిణి చేస్తున్న ముస్లిం మైనారిటీ నాయకులు

# పంచాయతీలో ఎక్కడ నీటి సమస్య ఉందో నిరూపించాలి


మాట్లాడుతున్న డి .వనిపెంట సర్పంచ్ రేనాటి బాలిశ్వర్ రెడ్డి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలంలోని డి. వనిపెంట పంచాయతీ పరిధిలో కొత్తపల్లి నీటి సమస్య ఎక్కడ ఉందో ఆళ్లగడ్డ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి భూమాకిషోర్ రెడ్డి నిరూ పించాలని డి. వనిపెంటపంచాయతీసర్పంచ్ రేనాటి బాలీశ్వరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం కొత్తపల్లి గ్రామానికి పల్లె నిద్రలో భాగంగా భూమా కిషోర్ రెడ్డి కొత్తపల్లి గ్రామానికి వచ్చిన సందర్భంగా అక్కడ నీటి సమస్య ఉందని తెలపడం విడ్డూరంగా ఉందన్నారు. నలుగురిని వెంటేసుకొని బజార్ మ్మడిపోయి వస్తే ఏమి అభివృద్ధి కనపడుతుందని విమర్శించారు. వనిపెంట గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడైనా నీరు సమస్య ఉందని నిరూపిస్తే తాను దేనికైనా సిద్ధమేనన్నారు.ఊరికి పల్లెనిద్రకు వచ్చేటప్పుడు 20,000ఖర్చు పెట్టుకుంటూ తిరుగుతున్న భూమా కిషోర్ రెడ్డికి అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిని పెద్దాయన గంగుల ప్రభాకర్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదన్నారు. గడపగడపకు మన మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే విజేంద్రారెడ్డి పంచాయతీకి 15 లక్షల రూపాయలువెంటనే మంజూరు చేయించడం జరిగింది అన్నారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మరో 5 లక్షల కూడా వచ్చిందని ఎస్సీ కాలనీలో త్వరలోనే సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న మన్నారు.నిర్మాణం చేపట్టేందుకు ఇప్పటికే అక్కడ మెటీరియల్ కూడా తోలడం జరిగింది అనివాటిని చూడకుండా అక్కడేదో బుడద ఉంది ఇక్కడే సమస్య ఉంది అని వాగడం సమంజసంకాదన్నారు. మమ్ములను విమర్శించే బదులు ముందు మీరు ఏం చేశారో చెప్పాలన్నారు.నాలుగు కోట్ల రూపాయలతో చెంచుగూడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరిగిందని ఇది ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ సంఘం రాష్ట్ర సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి గొప్పతనం కాదా అని ప్రశ్నించారు. వర్షం పడుతుండడంతో రోడ్డు వేయలేకపోయామని రెండు రోజుల్లో రోడ్డు నిర్మాణంచేవడతామన్నారు పేదలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంది స్తున్న ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు.ఏ గ్రామానికి వెళ్లిన ముందు ఆ గ్రామంలోని పరిస్థితులు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.

# గోనెగండ్లలో ఘనంగా మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు వేడుకలు


గోనెగండ్లలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :**మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు మిలాద్-ఉన్-నబి వేడకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి ఆయా గ్రామాల మసీదుల దగ్గర ముస్లీంలు ప్రత్యేక ప్రార్ధనలు జరుపు కొని గ్రామంలో పురవీధుల గుండా ప్రవక్త కు చెందిన భక్తి గీతాలను ఆల పిస్తు ప్రవక్తకు గుర్తుగా జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఆయన చూపిన ధర్మ సూత్రాలను వివరించా రు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు - పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ ర్యాలీ కార్యక్రమలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ఐ తిమ్మారెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గాలమాబు, దరగల కాజా. రహీంబాషా, షఫి బాషా, ఉసేని, యూసుఫ్, నజీర్మొమ్మద్, రహీంబాషా, మహబుబ్బాషా, అలీ భాష, మన్సూర్, మస్తాన్, షెకావలి, మజీద్ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**- భక్తితో మహ్మద్ ప్రవక్త తలనీలాల దర్శనం**

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** శాంతి, ధర్మం, సమానత్వం వంటి సూక్తులతో మెలగాలని 1500ఏళ్ల క్రితం మానవాళిని సన్మార్గంలో నడిపిన మహ్మద్ ప్రవక్త సొల్లల్లాహు అలాహి వసల్లం యొక్క ఈద్ ఏ మిలాద్-ఉన్-నబీ పండుగను ముస్లీం సోదరులు భక్తీ శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక గ్రామంలోనేకాక మండలంలోని గ్రామాల్లో ముస్లీం సోదరులు పండుగను నిర్వహించారు. ఉదయం నుండి ప్రతి మసీదులలో ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త సొల్లల్లాహు అలాహి వసల్లం యొక్క జీవిత చరిత్రను వివరించి ప్రతి ఒక్కరు ఆయన చూపిన మార్గంలోనే నడవాలని సూచించారు. అలాగే సర్వ మానవ కోసం ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క తలనీలాలను, ముభారక్‌ను భక్తిశ్రద్ధలతో ముస్లీం సోదరులు దర్శించుకున్నారు. అనంతరం జామీయా మసీదు షాజహద్ ఖాద్రీ జామీయా మసీదు పేష్ ఖాజా బందేనవాజ్, మసీదు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రాఘవేంద్ర సర్కిల్ మీదుగా ఈద్గా వరకు ర్యాలీ నిర్వహించారు. ముస్లీం సోదరులు తరలి వచ్చి మక్కా మదీనా ప్రతిమాను తయారు చేసి గ్రామంలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం ఎస్.ఐ వేణుగోపాల్ రాజ్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.


మసీదులో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లీం సోదరులు

# స్కిల్ డెవలప్‌మెంట్ స్కీంను స్కామ్‌గా మార్చిన సీఎం జగన్‌దే

**-ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి..చట్టం ఎవరికి చుట్టం కాదు**
**- టీడీపీ సీనియర్ నాయకులు**

**ఆదోని, మేజర్‌న్యూస్ :** స్కిల్ డెవలప్‌మెంట్ స్కీంను స్కామ్‌గా మార్చిన ఘనత సీఎం జగన్‌దేనని, కేవలం చంద్రబాబు నాయుడుపై కక్ష్యతోనే అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని టీడీపీ సీనియర్ నాయకులు సౌదీ రవూఫ్, మాన్వి దేవేంద్రప్ప, మదిరె భాస్కర్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం 15వ రిలే నిరాహారదీక్షనుద్దేశించి వారు మాట్లాడుతూ, జగన్‌రెడ్డి చేస్తున్న అరాచకాలను, అక్రమాలను ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి చట్టం ఎవరికి చుట్టం కాదని, ఈరోజు చట్టం తన చేతిలో ఉందని, చట్టాన్ని తన చుట్టంగా వాడుకొని అనవసరమైన కేసులు పెట్టి ఇరికిస్తే రేపు ప్రభుత్వం మారి ఎవరినైతే ఇబ్బంది పెట్టారో వారు అధికారంలోకి వచ్చిన తరువాత ఇదే విధంగా అమలు చేస్తే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఒకసారి గుర్తు చేసుకోవాలని హెచ్చరించారు.నాయకులు సాంబగల్ ఫక్రుద్దీన్, సోమశేఖర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రామచంద్ర, మల్లికార్జున, శ్రీనివాసులు, మల్లేశ్వరప్ప, మద్దికెర రామకృష్ణ, మైనార్టీ ఎం.డి. హుసేన్, నారాయణపురం షాషావలి, కారుమంచి, సలకలకొండ శీన, రామకృష్ణ, పక్కీరప్ప, గోవిందా, రమేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు సాహితీ దిగ్గజం గుర్రం జాషువా


నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** తెలుగు సాహితీ దిగ్గజం గుర్రం జాషువా అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎం.సుధాకర్‌బాబు అన్నారు. గురువారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుర్రం జాషువా 128వ జయంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్‌బాబు మాట్లాడుతూ జాషువా 36గ్రంధాలు, ఎన్నో కవితా ఖండాలు రాశారన్నారు. కేంద్ర సాహితీ అకాడమీ పురస్కారం, కళాప్రపూర్ణ, పద్మభూషణ్ పురస్కారాలు లభించాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు బతుకన్న, దేవిశెట్టి ప్రకాష్, బజారన్న, ఖాశీంవలి, అహ్మద్‌నూర్, షేక్‌ఖాజాహుసేన్, ప్రమీల, సత్యరాజు, రియాజ్, లజారస్, ఖాద్రి, సుబ్రమణ్యం, శివానంద్, ఆశీర్వాదం, ఆనందం, జేమ్స్, లక్ష్మి, మద్దమ్మ, అయ్యమ్మ, కరుణమ్మ పాల్గొన్నారు.

# ఎంఎస్.స్వామినాథన్‌కు ఘననివాళి


నివాళులర్పిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** నగరంలోని కలెక్టరేట్ మినీకాన్ఫరెన్స్‌లో గురువారం హరిత విప్లవకారుడు స్వామినాథన్‌కు జేసీ నారపురెడ్డి మౌర్య అధికారులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కన్నుమూశారని, ఆయన ఆహార వృద్ధిలో భారత స్వయం సమృద్ధి సాధించేందుకు కృషి చేశారన్నారు. ఆయన మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# అశోకా కాలేజ్‌కు అటానమస్ హొదా



**కల్లూరు, మేజర్‌న్యూస్:** స్థానిక ద్నుపాడులోని అశోకా ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలకు య్యుజీసీ అందించే ప్రతిష్ఠాత్మకమైన స్వయం ప్రతిపత్తి(అటానమస్) గుర్తింపు లభించినట్లు అశోకా కాలేజ్ ప్రిన్సిపాల్ డా ఆర్ నవీన్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా అశోకా కాలేజ్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ డా హరీష్ క్రిష్ణ మాట్లాడుతూ అశోకా కాలేజ్ నకు య్యుజీసీ అందించే ప్రతిష్ఠాత్మకమైన స్వయం ప్రతిపత్తి(అటానమస్) గుర్తింపు 2023–24 నుంచి 2032–2033 వరకు 10 సంవత్సరాల కాలానికి ఈ హొదా లభించినదని తెలిపారు. తమ కళాశాలకు ఈ హొదా లభించిన సందర్భంగా అందుకు కృషి చేసిన ఫ్యాకల్టీ, సహకరించిన విద్యార్థినిలకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వయం ప్రతిపత్తి (అటానమస్)గుర్తింపు ద్వారా సాంకేతిక మార్పులకు అనుగుణంగా సిలబస్, కోర్స్ లను మార్పు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ వివిధ విభాగాల అధిపతులు,టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినిలు హజరై భారీ కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచుత్షు, బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

# ఘనంగా మిలాదు ఉన్ నబీ పండుగ వేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను అత్యంత భక్తి శ్రద్దలతో ముస్లీంలు ఘనంగా నిర్వహించారు. మిలాదున్ నబి పండుగను పురస్కరించుకొని గురువారం సంతమార్కెట్ సమీపంలోని ఆసర్ మసీద్‌లో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మసీద్‌లో మహ్మద్ ప్రవక్త కేశ దర్శన భాగ్యం పట్టణ ప్రజలకు కల్పించారు. పట్టణ ప్రజలు ఆసార్ మసీద్‌కు వచ్చి మహ్మద్ ప్రవక్త కేశదర్శనాన్ని భక్తిశ్రద్దలతో చేసుకున్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ ప్రవక్త మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, శాంతి, ధర్మం, న్యాయం, అహింస మార్గాలలో ప్రజలు నడవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ప్రవక్త మార్గంలో నడిస్తు ఆయన బోదనలు పాటించాలన్నారు. ప్రవక్త జ న్మదినాన్ని పురస్కరించుకొని ఆసర్ మసీద్ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసార్ సయ్యద్ మాలిక్, ఖదీర్, సలాంబాష, సొసైటి హాజి ఖాదర్, గౌస్ పీరా, మహ్మద్ గౌస్ మౌలానా, ఖలీద్ మౌలానా, సజ్జద్, కలిముల్లా, హాజి మాలిక్, హబీబ్, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.


ఆసర్ మసీద్‌లో ప్రవక్తజన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న ముస్లీం మత పెద్దలు

# ఘనంగా విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ జయంతి



**కల్లూరు, మేజర్‌న్యూస్:** కర్నూల్ నగరంలోని సిఆర్ భవన్ నందు అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న అధ్యక్షత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు ఎస్ మునెప్ప, ఎస్ ఎన్ రసూల్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పరాయి పాలను నుండి మాతృభూమి విముక్తి కోసం నువ్వు నువ్వు మీసాల వయసులోనే 23 సంవత్సరాలకే ఉరితాడు వర్ణమాలగా స్వీకరించి మరనాన్ని అవహేళన చేస్తూ తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలిన సర్దార్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శ పాయడని వారు కొనియాడారు దేశంలోని యువకులందరూ భగత్ సింగ్ స్ఫూర్తితో దేశంలో జరుగుతున్న మత రాజకీయాలకు వ్యతిరేకంగా అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమించాలని అప్పుడే ఆయనకు నిజమైన నివ్వాలని వారు కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28 పూర్వపు పంజాబ్ రాష్ట్రంలో లాయల్ జిల్లా బాగా సమీపంలోని కత్తర్ కలాం గ్రామంలో సర్దార్ కిషన్ సింగ్ విద్యావతి దంపతులకు భగత్ సింగ్ జన్మించాడు కుటుంబ నేపథ్యం స్వాతంత్ర ఉద్యమంలో భాగం కావడంతో అతను చిన్నప్పటి నుండే దేశభక్తి బావలు పుష్కలంగా కలిగిన భగత్ సింగ్ మూడు సంవత్సరాల వయసులోనే తండ్రితో కలిసి పొలానికి వెళ్లి చిన్నచిన్న గడ్డి ముక్కలు నాటుతూ గడ్డి మొక్కలు నాటుతున్నాను మొక్కల చెట్లయి చెట్లకు తుపాకులు కాస్తాయని తండ్రితో చెప్పడం చూస్తే బ్రిటిష్ వారి పట్ల పోరాడేందుకు ఎంత దృఢ నిశ్చయంతో ఉన్నాడో అర్థమవుతుందన్నారు. చదువుతున్న కాలంలో గద్దర్ పార్టీలో సభ్యుడిగా ఉంటూ స్వాతంత్ర పోరాటం చేశాడన్న బ్రిటిష్ ప్రభుత్వం స్వాతంత్ర ఉద్యమకారులను అంచి వేయడం కోసం నల్ల చట్టాలు తీసుకొస్తే వాటికి వ్యతిరేకంగా ఢిల్లీ కోర్టులో పొగ బాంబుల, కరపత్రాలు వేసి తప్పించుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ పోలీసులకు పట్టుబడి కోర్టు ద్వారా యువతలో చైతన్యం నింపడం కోసం వాదనలు వినిపించిన యోధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి చంద్రశేఖర్, నగర అధ్యక్షులు బాబయ్య, నగర నాయకులు హుస్సేన్ భాష, కృష్ణ, చిన్న, మధు, చంద్రుడు, సూర్యనారాయణ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు కోసం మేము సైతమంటూ పోస్టుకార్డు ఉద్యమం

**– జగన్ జైలులో ఉన్నప్పుడు జగన్ కుటుంబ సభ్యులు ఆరాటం పడలేదా?**

**– టీడీపీ మాజీ ఇంచార్జీ కృష్ణమ్మ**


ఇంటింటి పోస్టుకార్డు చేస్తున్న టీడీపీ మాజీ ఇంచార్జీ కృష్ణమ్మ

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** బాబుకోసం మేము సైతమంటూ ఇంటింటా పోస్టుకార్డు ఉద్యమం చేపట్టినట్లు టీడీపీ మాజీ ఇంచార్జీ ఆది గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. గురువారం ఆదోని నియోజకవర్గంలోని మండిగిరి పరిధిలోని భ రత్ నగర్‌లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ టీడీపీ ఇంచార్జీ వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. సీఎం జగన్‌కు ఎన్నికల భయం పట్టుకొందని మొన్నటి వరకు వైనాట్ 175 అన్న ముఖ్యమంత్రి ఇప్పుడు సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో చాలామందికి టిక్కెట్లు ఇవ్వనంటున్నారని, ఎన్నికల భయంతోనే మీటింగ్‌లు పెడుతూ, హడావుడి చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులపై వైసీపీ నేతల విమర్శలు తగదన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు విజయలక్ష్మీ, షర్మిల, భారతిలు జగన్ కోసం ఆరాటం పడలేదా ? అని ప్రశ్నించారు. ఇప్పుడు చంద్రబాబు కోసం వచ్చిన భువనేశ్వరి, బ్రాహ్మణిలపై విమర్శలు చేస్తే సహించేది లేదని కృష్ణమ్మ హెచ్చరించారు. మంత్రి రోజా ఆరోగ్య పరిస్థితి బాగా ఉందో లేదో ఒకసారి చెక్ చేసుకోవాలని, రోజాకు మైండ్ దొబ్బింది కాబట్టి ఏది పడితే మాట్లాడుతున్నారన్నారు. ప్రజాక్షేత్రంలో జగన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చేబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మురళీ, రాష్ట్ర బీసీసెల్ మాజీ కార్యదర్శి వడ్డేమాన్ గోపాల్, సాదిక్ వలి, నాయుడు, రాఘవరెడ్డి, బాబురావు, నాగేంద్ర, రవి, మల్లి.కార్జున, రఫీక్, కుమార్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా, రాష్ట్రస్థాయిలో

# క్రీడా ఎంపిక పోటీలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 5 క్రీడా అంశాలలో జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడా ఎంపికలు జరుగుతాయని నంద్యాల జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకుడు రాజు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, హాకీ, టెన్నిస్, వాలీబాల్ ఒక్కొక్క క్రీడకు 30మంది బాలురు మాత్రమే 2023–24 సంవత్సరనకు అకాడమీ ఏర్పాటుకు తగు చర్యలలో భాగంగా జిల్లాస్థాయిలో ఈనెల 30వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు, రాష్ట్రస్థాయిలో అక్టోబర్ 10 నుంచి 13వ తేదీ లోపు ఈ ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని ఎంపికలు పులివెందులలోని ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తారని తెలిపారు. స్థానిక జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నంద్యాల క్రీడా ప్రాంగణం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, హాకీ, టెన్నిస్, వాలీబాల్ బాలురకు మాత్రమే ఈనెల 30వ తేదీ జిల్లాస్థాయిలో ఎంపికలకు హాజరుకావాలన్నారు. ఆసక్తి గల వారు ఇతర వివరాలకు నంద్యాల జిల్లా ముఖ్య శిక్షకుడు 9885240365లో సంప్రదించాలన్నారు.

### చంద్రబాబును విడుదల చేయకపోతే

# నిరసన ఉధృతం చేస్తాం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని లేదంటే నిరసనలు ఉదృతం చేస్తామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వంగాల శివరామిరెడ్డి, కంచర్ల గోవిందరెడ్డి, గిరిరాజు, శివప్రసాద్‌రెడ్డి, వేణుగోపాల్, సతీష్, మున్నాలు హెచ్చరించారు. గురువారం చంద్రబాబు అరెస్టును ఖండిస్తు శ్రీశైలం నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు కొనసాగగా సీనియన్‌నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అరాచ పాలన సాగిస్తు కక్ష్యసాధింపు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. లోకేష్‌బాబు, చంద్రబాబులకు వస్తున్న ప్రజాదరణ చూసి వణుకుపుట్టి ఏమిచేయాలో తెలియక సైకోలాగా ప్రవర్తిస్తు అక్రమంగా అరెస్టు చేయించారని , ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ పాలనను సాగనంపేందుకు సిద్దంగా ఉన్నారని, జగన్ పాలనతో విసుగు చెందారని అన్నారు. బాబు అరెస్టును ప్రతి ఒక్కరు ఖండిస్తున్నారని, ఒక్కచాన్స్‌తో అధికారంలోకి వచ్చి అధికారం ఉందని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే సహించేది లేదని, ప్రజలు చూస్తు ఊరుకోరని అన్నారు. బాబు అరెస్టుతో టిడిపి గెలుపు ఆగదని, ప్రజా తీర్పు త్వరలోనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్, అరిఫ్, రమణారెడ్డి, నాగార్జున గౌడు, శివారెడ్డి, రమేష్ గౌడు, నాగూర్‌ఖాన్, అబ్దుల్లాపురం బాష, టిడిపి నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


బాబు అక్రమ అరెస్టును ఖండిస్తున్న రిలే దీక్షలు చేస్తున్న టిడిపి నాయకులు

సూర్య



# జగన్ అరాచక పాలనకు స్వస్తి పలుకుదాం

- చంద్రబాబు అరెస్టుకు నిరసనగా
- టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులతో ర్యాలీ
- టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



**కల్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కొనసాగుతున్న జగన్ అరాచక పాలనకు స్వస్తి పలుకుదామని టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పిలుపునిచ్చారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ గురువారం గౌరు దంపతుల స్వగృహం మాధవి నగర్ నుండి నంద్యాల చెక్ పోస్ట్ వరకు బాబు కోసం మేము సైతం అంటూ నిరసనగా టీడీపీ జనసేన శ్రేణులతో కలిసి మొబైల్ ఫోన్ ఫ్లాష్ లైటింగ్ తో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గౌరు చరిత మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని పేర్కొన్నారు. చంద్రబాబు వస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు చింతా సురేష్, హసీనా బేగం బొల్లవరం సతీష్ కార్యకర్తలతో భారీ ఎత్తున పాల్గొని ఈ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి, నంద్యాల పార్లమెంట్ ఇంఛార్జి మాండ్ర శివానంద రెడ్డి,టీడీపీ నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పేరుగు పురుషోత్తం రెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, టిడిపి బెస్త సాధికారిక కమిటీ జిల్లా అధ్యక్షులు పీజీ వెంకటేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, బిసి సెల్ రాష్ట కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్,కల్లూరు మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు, బివియన్ రాజు యాదవ్, మాజీ ఎంపీపీ వాకటి మాధవి, మాదేష్, క్రిస్టియన్ సెల్ బాబు రాజు, కల్లూరు మండలం లక్ష్మీపురం పుల్లారెడ్డి, ఉలిందకొండ ఇవి రమణ, కలాం,కరీం,పర్ల మహానంది, రవి, దొడ్డిపాడు మహబూబ్ బాషా, పెద్దటేకురు సురేష్, నెర్వాడ జాఫర్, బొల్లారం రమణ రెడ్డి, ఓర్వకల్లు మండల నాయకులు నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి, విజయుడు, అర్బన్ నాయకులు శ్రీనివాసరావు, కేతురూ. మదు,పల్లె రఘునాథ్ రెడ్డి, ధనుంజయ, బీవీ చంద్ర, వై జగన్ రెడ్డి, ఖాజమియ, చాకలి నరసింహులు, రామకృష్ణ, నందికొట్కూరు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘుసంస్కర్తల సేవలు చిరస్మరణీయం

- పిసి పీఎన్‌డీటీ (గర్భస్థ పిండ పరీక్ష నివారణ) చట్టంపై ప్రజలకు అవగాహన
- సూపరిండెంట్ డాక్టర్ వి. సారిక
- సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** సంఘుసంస్కర్తల సేవలు, శాస్త్రవేత్తలు సేవలు చిరస్మరణీయమని మరియు గర్భస్థ పిండ పరీక్ష నివారణ చట్టంపై ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరమని సి హెచ్ సి వైద్యశాల సూపరిండెంట్ డా. వి సారిక అన్నారు.గురువారం సామాజిక కార్యకర్త పి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో వైద్యశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కుక్క కాటుకు వ్యాక్సిన్ కనుగొన్న శాస్త్రవేత్త డాక్టర్ లూయి పాశ్చర్ వర్ధంతి ,విప్లవ కెరటం శ్రీ భగత్ సింగ్ జయంతి ,మహాకవి శ్రీ గుర్రం జాషువా జయంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పీఎన్‌డీటీ చట్టం పై ప్రజలకు అవగాహణ సదస్సు,భ్రూణ హత్యలు నివారించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని వారు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో మన దేశంలో గణాంకాలు పరిశీలిస్తే ఆడపిల్లల నిష్పత్తి తగ్గుతున్నది. కాలానుగుణంగా వస్తున్న మార్పులు వల్ల దంపతులు మగపిల్లాడు పుడితే బాగుంటుందని భావించడం వల్ల ఆడపిల్లల భ్రూణ హత్యలు జరుగుతున్నా కారణంగా ఇలాంటి హత్యలను నిలువరించేందుకు ప్రభుత్వం 1994లో పిసి పీఎన్‌డీటీ (గర్భస్థ పిండ పరీక్ష నివారణ) చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం పై పూర్తిస్థాయిలో అవగాహనతో అక్రమ లింగనిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై సమాచారం అందించడానికి సమాజంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా ఈ చట్ట అమలుకు సహకరించాలని బేతంచెర్ల ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ వి. సారిక అన్నారు. ఆడ మగ ఇద్దరూ సమానమేనని, లింగ వివక్ష చూపడం నేరమేనని అన్నారు. ఆడబిడ్డలను పుట్ట నిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దాం వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సంగీత,స్టాఫ్ నర్స్ హెచ్.కవిత, ఎం.రాజేశ్వరి, బి.జి.ఉషరాణి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భౌతిక దాడికి పాల్పడిన వారిపై

## చర్యలు తీసుకోవాలి

– ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పీటీ సాయిప్రదీప్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు జీజీహెచ్‌లో స్టాఫ్ నర్సులపై దాడికి పాల్పడిన హౌస్ సర్జన్, వైద్య విద్యార్థి హర్ష, అతని అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పీటీ సాయిప్రదీప్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. జీజీహెచ్‌లో డూటీలో ఉన్న స్టాఫ్‌నర్సులకు భద్రత కరువైందన్నారు. ఇంకోసారి స్టాఫ్ నర్సులపై దాడికి పాల్పడితే మా సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. సంబంధింత విషయాన్ని డీఎంఈ దృష్టికి తీసుకెళ్తామన్నారు. జీజీహెచ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

జీ తెలుగు అందిస్తోన్న

## సరికొత్త సీరియల్ సీతే రాముడి కట్నం

అక్టోబర్ 2 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12.30 గంటలకు



సీతే రాముడి కట్నం సీరియల్ లోగో

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్ట్‌లతో సాగే సీరియల్స్‌ను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమై అంశంతో సాగే సీరియల్‌ను తన అభిమాన వీక్షకులకు అందించేందుకు సిద్ధమైంది. ఆసక్తికరమైన కథ, కథనంతో అత్తాకోడళ్ల మధ్య సాగే సరికొత్త సీరియల్ సీతే రాముడి కట్నం. ఈ సీరియల్‌లో అత్తాకోడళ్ల మధ్యనున్న ప్రత్యేక బంధాన్ని కొత్త కోణంలో చూపించనున్నారు. అనుకోకుండా ముడిపడే సీతారాముల బంధం, సహజమైన అందంతో ఆత్మసంతృప్తికి ప్రాధాన్యమిచ్చే కోడలు, ఆకర్షించే బాహ్య సౌందర్యమే ప్రధానమైనదిన భావించే అత్త మధ్య సాగే ఈ కథలోని మలుపులు సీరియల్‌ని మరింత ఆసక్తికరంగా మారుస్తాయి. ఈ సీరియల్ కథ నిరాడంబరత, నిష్కలమైన మనసుతో నిజాయితీగా జీవించే సీత అనే సాధారణ అమ్మాయి చుట్టూ తిరుగుతుంది. ఈ సీరియల్‌లో సీతగా వైషవి. రామ్ సమీర్ నటిస్తున్నారు. మహాలక్ష్మిగా మంజుల పరిటాల నటించడం విశేషం. ఇక సీత తండ్రి శివక్రిష్ణ పాత్రలో ప్రముఖ నటుడు ఇంటూరి వాసు కనిపించనున్నారు. సీతే రాముడి కట్నం సీరియల్ ప్రారంభంతో మిగతా సీరియల్స్ ప్రసార సమయాల్లో స్వల్ప మారులు ఉంటాయి. అక్టోబర్ 2నుంచి సోమవారం–శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12.30గంటలకు ఈ సీరియల్ ప్రారంభం కానుంది.

## ఎంఎస్ స్వామినాథన్ మృతికి సీపీఐ సంతాపం

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్:** హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాథన్ మృతికి సీపీఐ జిల్లా సమితి తరపున ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య తెలిపారు. రైతుల కష్టాలకు కారణాలు, రైతు ఆత్మహత్యల నివారణ, నీటిపారుదల, పండించిన పంటలకు గిట్టుబాటు ధర తదితర అంశాలపై లోతుగా దేశవ్యాప్తంగా అధ్యయనం చేయడానికి స్వామినాథన్ నేతృత్వంలో వేసి కమిషన్ నివేదికను 2006లో గత యూపీఏ ప్రభుత్వానకి అందజేశారని, అయినప్పటికీ ఇప్పటి వరకు ఆ సిఫారసులు అమలుకు నోచుకోలేదన్నారు. ఇలాంటి ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త మృతిచెందడం దేశానికి తీరని లోటన్నారు.

## నిజాయితీకి సంకెళ్లా

### ప్రజా సమస్యలపై రోడ్డెక్కి ప్రభుత్వాన్ని నిలదీయడం అపరాధమా ?



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల నగర పంచాయతీ బోయపేట నందు " బాబుతో నేను " కార్యక్రమాన్ని పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిజాయితీకి మారుపేరైన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు సంకెళ్లు వేయడం ప్రజాస్వామ్యం కూని చేయడమేనని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకుందాం సైకో ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం బాబుతో నేను అంటూ కాలనీలోని మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన తెలుపుతూ మహిళలు బాబుకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు మల్లిపెద్ది నాగేశ్వర్ రెడ్డి, రామ్మూర్తి, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ, లోకేష్ గౌడ్, బజారు, కానాల అంజి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంపై జిల్లా అధికారుల చిన్నచూపు

- సరిపడ సిబ్బంది లేనప్పుడు ప్రజల సమస్యల పరిష్కారం ఎలా?
- జిల్లాలో బండిఆత్మకూరు రెవెన్యూ కార్యాలయంలో వింత పరిస్థితి



బండిఆత్మకూరు మండల రెవెన్యూ కార్యాలయం

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** బండిఆత్మకూరు మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారం దేవుకెరుక కానీ ప్రజలకు సంతృప్తికరంగా సేవలు అందించడంలో సరిపడ సిబ్బంది మండల రెవెన్యూ కార్యాలయంలో లేకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరతను తీరుస్తామనే మాటలు ఊహాగానాలకే పరిమితమయ్యాయి. నంద్యాల జిల్లాలోని బండి ఆత్మకూరు మండల రెవెన్యూ కార్యాలయంలో వింత పరిస్థితి. గత ఐదు సంవత్సరాల నుంచి కార్యాలయంలో ఏదో విధంగా సిబ్బంది కొరత ఉండనే ఉంటుంది. ఇప్పుడు కార్యాలయంలో అన్ని సమస్యలకు తహాశీల్దార్, డిప్యూటి తహాశీల్దార్లే బాధ్యతలు చేపడుతున్నారు. చిన్న సమస్యల నుంచి భూ సమస్యల పరిష్కారం వరకు ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఆదాయ, కుల సర్టిఫికేట్లు, ఫ్యామిలీ సర్టిఫికేట్ల కోసం ప్రజలు తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సిబ్బంది కొరత తోడు రీ సర్వే పనులు, స్టోన్ ప్లాంటేషన్, ఆర్ఓఆర్, కోర్టు కేసులు అదనంగా ఇద్దరు రెవెన్యూ అధికారులపైనే భారం పడుతూ ఒత్తిడితో పని చేయాల్సిన పరిస్థితి మండలంలో ఏర్పడింది. ఇటీవల మండలంలో జరిగిన జగనన్నకు



బండిఆత్మకూరు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ (ఫైల్‌ఫోటో)

చెబుదాం కార్యక్రమంలో అత్యధికంగా మూడు భాగాలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందడంతో జిల్లా కలెక్టర్ ఆశ్చర్యం వ్యక్తం చేసిన పరిస్థితి మండల ప్రజలకు విధితమే. రెవెన్యూ ఉద్యోగుల కొరతపై జిల్లా అధికారులు చొరవ తీసుకోక పోవడంతోనే మండలంలో భూ సమస్యలు పరిష్కారం కాక రోజు రోజుకు అధికమవుతున్నాయని రైతులు అంటున్నారు. సరిపడ సిబ్బంది లేకుండా ఉన్న ఇద్దరు అధికారులు 15 గ్రామాలకు రెవెన్యూ గ్రామాలకు సంబంధించి సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తారని రైతులు, ప్రజలు జిల్లా అధికారులను ప్రశ్నిస్తున్నారు. సిబ్బంది కొరత వల్ల మండల కార్యాలయానికి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు విముకత చూపుతున్నారు. ఇటీవలే మండలంలోని ఏడు గ్రామాలలో భూ సర్వే దానికి సంబంధించిన మండల స్థాయి అధికారి(రీ సర్వే డిటి) లేకుండానే పూర్తయింది. జూనియర్, సీనియర్ అసిస్టెంట్ల ఖాళీలు నెలల తరబడి అలాగే ఉంది. కార్యాలయానికి ప్రముఖ పాత్ర వహించే ఆర్ఐ విధుల్లో లేకపోవడం ఉన్న ఆర్ఐని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని జిల్లా కార్యాలయానికి సరెండర్ చేసి సుమారు నెల దాటినా ఇప్పటి వరకు భర్తీ చేయకపోవడంతో రెవెన్యూ కార్యాలయంలో సమస్యలు తిష్ట వేసి కూర్చున్నాయి. సిబ్బంది కొరతను తీర్చకపోవడంతో మండల రెవెన్యూ వ్యవస్థపై ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఏర్పడుతుంది. జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ మండల రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కొరతపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు , మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# ప్రవక్త మార్గం.. మానవాళికి అనుసరణీయం ..!

- ప్రవక్త బాటలో అందరూ నడవాలి
- మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు
- ఘనంగా మిలాద్ - ఉన్ - నబీ వేడుకలు
- ర్యాలీ నిర్వహించిన ముస్లింలు



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** శాంతి, ఐక్యత సందేశాలతో మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గం ఆదర్శనీయమని, అనుసరణీయమని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. గురువారం మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో మిలాద్ – ఉన్ – నబీ వేడుకలు ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని అన్ని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జమీయ మసీదు నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ నినాదాలు చేస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. జామియా మసీదు నుండి ఖునీ పంజామైదానం, సున్నంబట్టీ మసీదు, గోనెగండ్ల రోడ్డు, హాఫిజ్ మసీద్, గాంధీ సర్కిల్, సోమప్ప సర్కిల్ మీదుగా తిరిగి జామియా మసీదు వరకు ముస్లింలు శాంతి ర్యాలీ నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త గీతాలను పాడుకుంటూ ఊరేగింపుగా బయలుదేరారు. ఈ సందర్భంగా మత పెద్దలు సయ్యద్అసదుద్దీన్ ఖాద్రి షర్ఫి, సయ్యద్ సైఫుల్లా ఖాద్రి, మొయినుద్దీన్ షర్ఫి, లతీఫ్ఖాద్రి చమన్,ముంతజీన్ భాషా షర్ఫి, మౌలానలు మహబూబ్ జిలానీ, రోషన్జమీర్, మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్ హమీద్, రషీద్, అబ్దుల్ రహీం, మహబూబ్, జామియా మసీద్ ప్రెసిడెంట్ ఖాసీం బేగ్ లు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ఇచ్చిన సందేశం వల్ల ప్రపంచవ్యాప్తంగా శాంతి నెలకొం దన్నారు. ప్రవక్త అనేక మంచి మాటలు, మార్గాలు చూపారన్నారు. మహ మ్మద్ ప్రవక్త బోధన, ఆయన మార్గం, చూపిన దాతృత్వం, కరుణ, ధార్మిక చింతన, సర్వ మానవ సమానత్వం, ఐక్య మత భావన మానవాళికి అనుసర



ర్యాలీలో పాల్గొన్న ముస్లింలకు రస్నా, నీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ణీయమన్నారు. మహమ్మద్ ప్రవక్త ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని కొనియాడారు. ప్రవక్త చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. తోటి వారికి సాయం చేయాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ముస్లిం పెద్దలు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సోదరభావంతో కలిసిమెలిసి జీవించాలన్నారు. అలాగే సోమప్ప సర్కిల్లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులకు రస్నా , నీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు. పట్టణ సీఐ మధుసూదన్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కాగితం కప్పు.. క్యాన్సర్ ముప్పు

- పేపర్ గ్లాసులో వేడి ద్రావణాలు త్రాగరాదు
- క్యాన్సర్తో పాటు అనేక వ్యాధులు
- మట్టి, గాజుగ్లాసుల వినియోగం మేలు

**కర్నూలుటౌన్,మేజర్ న్యూస్ :** గతంలో టీ, కాఫీలు, జ్యూస్ లు గాజు గ్లాసులో ఇచ్చే వారు. కాలం మారడం తోపాటు వీటి స్థానంలో డిస్పోజబలు పేపర్ గ్లాసులు వచ్చాయి. నేడు ఎక్కువ శాతం మంది పేపర్ గ్లాసులో వచ్చాయి. పేపర్ గ్లాసు ల్లో కాఫీ, టీలు తాగడం వల్ల రోగాలు ప్రబలుతా యని వైద్యులు చెబుతున్నారు. పేపర్ గ్లాసుల్లో నీళ్లు పోస్తే మెత్తబడుతుంది. కానీ టీ, కాఫీలు పోస్తే పేపర్గ్లాసు గట్టిప డుతుంది. వీటి లోపల పాలిథీన్తో లేయర్ను వేస్తారు. అది అనేక ప్రాణాంతక వ్యాధులకు గురికావాల్సి వస్తుందని వైద్యులు, పర్యావరణ శాస్త్రవేత్తల అధ్యయనం లో తేలింది. ఒకప్పుడు స్టీలు గ్లాసులు, గాజు గ్లాసులను విరివిగి విని యోగించేవారు. గ్లాసుల స్థానంలో పేపర్ కప్పులు వినియో గించడం పెరిగింది. వాటి ముప్పును గ్రహించలేకపో



పేపర్ కప్పుల్లో టీ పోస్తున్న దృశ్యం

తున్నారు.

**అనేక వ్యాధులకు మూలం :** పేపర్ కప్పులో టీ పోస్తే పేపర్గ్లాసులో ఉన్న పాలిథీన్ లేయర్ కరిగిపోతుంది. దీన్ని తాగడం ద్వారా మైక్రో ప్లాస్టిక్ శరీరంలోకి చేరి ఒక లేయర్గా ఏర్పడుతుంది. కొంతమందికి మైక్రో లేయర్ విరోచనం ద్వారా బయటక వస్తుంది. ఎక్కువ మందికి పొట్టలోనే ఉంటాయి. వాటి కారణంగా గుండె జబ్బులు, రక్తనాళాల జబ్బులు, లివర్ సమస్యలు, జీర్ణకోశ వ్యాధులు, ప్రేగులో అల్సర్లు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పరిశోధనల్లో తేలింది. వీటితో పాటు మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు వస్తాయని పర్యావరణ విశ్లేషకులు చెబుతున్నారు.

**45డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే :** పేపర్ కప్పుల్లో చల్లటి పదార్థా లు తాగితే అంతగా ప్రమాదం ఉండదు. అలాగే నీరు, జ్యూస్ తాగినా ప్రమాదం ఉండదు. ఉష్ణోగ్రత 45డిగ్రీలు దాటితే టీ, కాఫీ వంటితాగితే మైక్రో లేయర్ శరీరంలోకి చేరుతది. ఎప్పుడైనా ఒక్కసారి తాగితే పర్వాలేదు కానీ అనేక సార్లు తాగితే వాటి ప్రభావం చూపుతుందని నిపుణు లు అంటున్నారు. కర్నూలులో రోజుకు సుమారు 10వేల నుంచి 20వేల ద్వాకా పేపర్కప్పుల్లో టీ, కాఫీ అమ్ముతున్న ట్లు దుకాణాల యజమానులు చెబుతున్నారు. దీంతో అధిక



క్యాన్సర్కు కారణమవుతున్న పేపర్ టీ కప్పులు

మొత్తంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. వాటిని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి కృషి చేస్తున్నాం.. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



జ్యోతి ప్రజ్వోలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్,మేయర్



కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తల్లిదండ్రులు

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. గురువారం నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ టూరిజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకల కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన,నగర మేయర్ బి.వై.రామయ్య పాల్గొని కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టూరిజం అంటే మన కలలను, మన సాంప్రదాయాలను, మన సాంస్కృతిని ప్రపంచానికి చాటిచూపడమేఅన్నారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాలైన ఓర్వకల్లు రాక్ గార్డెన్, గార్గేయపురం వద్ద ఉన్న బోటింగ్, కేతవరం ప్రాచీన రాతి చిత్రాలు, లక్ష్మీపు రం వద్ద ఉన్న జగన్నాథ గట్టు తదితర ప్రాంతాల్లో పర్యా టక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రాంతాలకు పర్యటకుల ను ఆకర్షించే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగి ందని మరింత ఆకర్షించే విధంగాతగినచర్యలు తీసుకుం టామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక శాఖ అధి కారులందరిలో ఉత్తమ పర్యాటక శాఖ అధికారిగా కర్నూల్ అధికారికి రావడం సంతోషంగా ఉందని అదే విధంగా బెస్ట్ టూరిస్ట్ ఫ్రెండ్లీ ఎయిర్పోర్ట్గా ఓర్వకల్ విమానాశ్రయ డైరెక్టర్కి అవార్డ్ రావడం కూడా సంతో షంగా ఉందన్నారు.నగరమేయర్ బివై రామయ్య మాట్లా డుతూ కలెక్టర్ కుటుంబంలో కూడా కళాకారులు ఉన్నా రు, అందుకే కలెక్టర్కి వారి తండ్రికి కళాకారులను ప్రోత్సహించడం తెలుసు అందుకే ఈరోజు ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను రాష్ట్రంలో ఏ జిల్లాలో చేయని విధంగాకర్నూలు జిల్లాలో అంత విజయవంతం గా చేశారని చెప్పడంలో సందేహమే లేదని పేర్కొన్నారు. టూరిజం అధికారి విజయ మాట్లాడుతూ ప్రతి సంవత్స రంమాములుగా జరుపుకున్నట్లే ఈ సంవత్సరం కూడా అలాగేజరుపుకుందామనికలెక్టర్దృష్టికి తీసుకొని వెళ్లగా, ఎంత ఖర్చు అయిన పర్లేదు నిధులు నేను సమకూరు స్తాను ఈసారి చాలా గొప్పగాప్రపంచ పర్యాటక దినోత్స వాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించడం జరిగిందన న్నారు.జిల్లా పర్యాటక, సాంస్కృతికఆధ్వర్యములో ఏర్పా టు చేసిన ప్రముఖ ప్రసిద్ది గాంచిన కూచిపుడి డాన్సర్ అంబికా రింగ్ డాన్స్, కూచిపుడి మరియు ఫిల్మ్ ఇండస్ట్రి కొరియోగ్రాఫర్ అయిన డాల్ కింగ్ మోహన్ బాబు యొక్క హ్యూమన్ స్ప్రింగ్ యాక్ట్ ప్రదర్శన మొదలగు సాంస్కృతిక కార్యక్రమలు చూపరులను ఎంతగానో ఆక ట్టుకున్నాయి. తదనంతరం బెస్ట్ టూరిజం అధికారిగా అవార్డు పొందిన విజయ, బెస్ట్ ఫ్రెండ్లీ ఐర్ పోర్ట్గా కర్నూలు జిల్లా ఐర్ పోర్ట్ డైరెక్టర్ గా అవార్డ్ పొందిన విద్యా సాగర్ కూచిపుడి డాన్సర్ అంబికా రింగ్ డాన్స్, కూచిపుడి మరియు ఫిల్మ్ ఇండస్ట్రి కొరియోగ్రాఫర్ అయిన డాల్ కింగ్ మోహన్ బాబు యొక్క హ్యూమన్ స్ప్రింగ్ యాక్ట్ప్రదర్శన మొదలగు సాంస్కృతిక కార్యక్ర మలు ప్రదర్శించిన కళాకారులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికె ట్లు అందజేశారు.కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్



నృత్యం చేస్తూ వినాయక ముఖాన్ని చూపిస్తున్న దృశ్యం



కార్యక్రమంలో నృత్య ప్రదర్శన దృశ్యం

పత్తి ఓబులయ్యకు, స్వాతంత్ర సమరయోధుడు ఎస్ డి నారాయణరావు కుమారుడుఎస్డి. చంద్రశేఖర్, ట్రావెల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేష్కి జిల్లాకలెక్టర్ మెమెం టో అందించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తల్లితండ్రులు మాజీ ఐఏఎస్ గుమ్మళ్ళ బలరామయ్య సుగుణ దంపతులు డిఆర్ఓ మధుసూదన రావు, టూరిజం అధికారి విజయ, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీస ర్ శ్రీనివాస్, మత్స్య శాఖ అధికారి శ్యామల, సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.